

సీఎం సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## శంకర్‌నాయక్‌ను గెలిపించి అభివృద్ధిని స్వాగతిద్దాం

- ప్రజా ఆశీర్వాద సభకు తరలిన జనం
- జెండా ఊపి ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

నెల్లికుదురు, అక్టోబర్ 27: 'బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌ను మూడోసారి గెలిపించుకుందాం.. అభివృద్ధిని స్వాగతిద్దాం' అని జడ్పీటీసీ మేకపోతు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఆస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రజా ఆశీర్వాద సభకు మండల కేంద్రంతో పాటు గ్రామాల నుంచి వేలాదిగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించి అనంతరం మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి 300పైగా బస్సులు, వాహనాల్లో మండలం నుంచి 11వేల మంది సీఎం సభకు వెళ్లారన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్న శంకర్ నాయక్‌ను మరోమారు గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, వావిలాల సర్పంచ్ శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్, పులి రామచంద్రు, ఆదిరెడ్డి, బిక్కు నాయక్, గుండా వెంకన్న పాల్గొన్నారు.

## 'ఉపాధి' పనులను వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడతున్న ఎంపీడీవో అపర్ణ

గంగారం, అక్టోబర్ 27: మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కల్పించాలని ఎంపీడీవో అపర్ణ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ ప్రాంగణంలో జీపీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బందితో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు. గ్రామాల్లో ఉపాది పనులను వేగవంతం చేయాలని, పల్లెప్రగతిలో భాగంగా శానిటేషన్ పనులు, తడి, పొడి చెత్త ఎప్పటికప్పుడు వేరు చేయాలని, వీధుల్లో చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉండాలని, వాటి పై జీపీ కార్యదర్శులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, కార్యదర్శులు స్వరూప, నరేశ్, హితేశ్వర్, రామారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమ్మయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.



అల్పాహారం కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఈవో రామారావు

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు**

కురవి, అక్టోబర్ 27: ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని నేరడ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఓటర్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఓటు విలువను తెలుసుకోవాలన్నారు. 'ఓటు విలువ, కొత్త ఓటరు నమోదు' ప్రక్రియను వివరించారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఓటు విలువను తెలుపాలన్నారు. అనంతరం ఎంపీపీఎస్‌లో ప్రారంభమైన అల్పాహారం కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాంనర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 27: జిల్లా కేంద్రంలోని శనిగపురం రోడ్డులో శుక్రవారం ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద బహిరంగ సభకు బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. బేతోలు, అనంతారం, జమాండ్లపల్లి గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీగా వెళ్లారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే నిరుపేదలకు లబ్ధి జరుగుతుందని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో షేక్ ఖాదర్‌బాబా, సంతోష్, రాంజీనాయక్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి: ప్రజా ఆశీర్వద సభకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ యూత్ ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ఆహర్నిషలు కృషిచేస్తామన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ కే విజయ్‌యాదవ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బైరు కొమురయ్య, గ్రామ కోఆప్షన్ సభ్యుడు ఒడపెల్లి సందీప్, గ్రామ యూత్ అధ్యక్షుడు ఉడుత అనిల్‌యాదవ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి బైరు వినయ్‌గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల సుధాకర్, ఉపాధ్యక్షుడు చెడెపాక సురేశ్, సీనియర్ నాయకుడు కొండయ్య, కార్యకర్తలు నాగేందర్, సాయి, నరేశ్, సతీశ్, మల్లయ్య ఉన్నారు.

గూడూరు: బీఆర్ఎస్ ఆశ్వీరాద సభకు మండల ఇన్‌చార్జి బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 39 జీపీల్లోని గ్రామాలు, గూడేలు, తండాల నుంచి 120 బస్సులు, 100 వరకు ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ బస్సుల్లో 10వేల జనాబా తరలివెళ్లారు. వెళ్లినవారిలో పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఖాసీం, నాయకులు సంపత్‌రావు, సురేందర్, కిషన్, మన్మోహన్‌రెడ్డి, శోభన్‌రెడ్డి, ముక్కా లక్ష్మణ్‌రావు, వెంకన్న వంటి ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ గ్రామఅధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, ప్రజలు తరలివెళ్లారు.



కేసముద్రం: సీఎం సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



మహబూబాబాద్ రూరల్: ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బేతోలు నాయకులు

కేసముద్రం: సీఎం కేసీఆర్ సభకు కేసముద్రం నుంచి బీఆర్ఎస్ నాయకులు, రైతులు, తెలంగాణ వాదులు, మహిళలు, మేదావులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. స్వచ్ఛందంగా డీసీఎంలు, ట్రాక్టర్లు, టాటాఏస్‌లు, ఆటోలు, కార్లు, బైక్‌లపై తరలి వెళ్లారు. వారిలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రంగారావు, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేశ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ పోలెపల్లి నెహ్రూరెడ్డి, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, నాయకులు ఊకంటి యాకూబ్‌రెడ్డి, రావుల రవిచందర్‌రెడ్డి, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, రావుల నవీన్‌రెడ్డి, జాటోత్ హరీశ్‌నాయక్, జీ రమేశ్, బీ శ్రీనివాస్, డీ వెంకన్న, బీ వెంకన్న, ఏ ప్రభాకర్, జీ వీరూనాయక్,ఎల్ పిచ్చయ్య, ఎంరవీందర్‌గౌడ్ ఉన్నారు.



ఇనుగుర్తి: సభకు బయల్దేరిన బీఆర్ఎస్ నాయకులు



గూడూరు: జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న భరత్‌కుమార్‌రెడ్డి

## నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

గార్ల, అక్టోబర్ 27: మండల కేంద్రంలోని వేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని రథోత్సవంతో పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా మర్రిగూడెం ఆలయానికి తీసుకెళ్లారు. శనివారం మధ్యాహ్నం 12:15 గంటలకు వేట వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి నందనం కవిత, ఆలయ కమిటీ సభ్యులు బుడిద రాణి, మల్లం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



వేంకటేశ్వరస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు, అర్చకులు

## నవంబర్ ఒకటిన ఇల్లందులో ప్రజా ఆశీర్వాద సభను విజయవతం చేయాలి

బయ్యారం, అక్టోబర్ 27 : ఇల్లందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ విజయాన్ని కాంక్షిస్తూ నవంబర్ ఒకటిన నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు విజయవంతం చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి సభ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. మండలంలోని 29 జీపీల నుంచి 10వేల మందిని తరలించాలని, అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, అందుకు కృతజ్ఞతగా ప్రతి ఇంటి నుంచి తరలిరావాలనారు. అనంతరం ఎంపీటీసీల వారీగా ఇన్‌చార్జులను నియమించారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తతా గణేశ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, నాయకులు అంగోత్ శ్రీకాంత్‌నాయక్, సొసైటీ వైస్‌చైర్మన్ గంగుల సత్యనారాయణ, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు కొండ్రెడ్డి సోమిరెడ్డి, ఆత్మ కమిటీ సభ్యులు ఏనుగుల ఐలయ్య, బానోత్ శ్రీనునాయక్, మండల ఉపాధ్యక్షుడు బానోత్ మురళీకృష్ణ, అధికార ప్రతినిధి సంకు సత్తిరెడ్డి, ఎంపీటీసీ తమ్మిశెట్టి కుమారి, యూత్ అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్, ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, వెంకటపతి, కృష్ణ, శ్రీను, సోమిరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ బిందు